కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ కార్యవర్గ సమావేశంలో శ్రీ నందా తమపై కురిసిన విమర్శల తర్వాత సోమవారం రాత్రి ప్రధాని కలుసుకుని రాజీనామా రాయలు చేశారు. కొన్ని గంటలలో ఆయన మంత్రి వర్గం నుంచి వైదొలగిపోతాడని అందరూ భావించారు. అయినప్పటికీ కూడా గూండాలు దాడులయినందో దేశీయాంగ శాఖ మంత్రిగా ఉండటం విషయంలో ఆయన భావమేమో గా లేదు. ఆ రోజు సాయంకాలం ప్రధాని తన నివాసానికి వచ్చినపుడు కూడా శ్రీ కామరాజ ఈవంగానే అనేలో చెప్పారు.

కాని మరో వారం తరువాతగాని శ్రీ కామరాజ సూచన మేరకు వెంటనే ప్రధాని తన మంత్రి వర్గాన్ని నిర్మించేటప్పుడు, శ్రీ నందాను పోస్టు ఏదో లేని మంత్రిగా పుంచ దలచింది. కాని, తనకు ఇష్టం లేక పోయినా, శ్రీ కామరాజ కోరికను అనుసరించి, అతని గౌరవనీయమైన పోర్ట్‌ఫోలియోనే నిర్వహించుకొచ్చింది. నెలలు గడచినప్పటికీ నందా విషయంలో ప్రధాని వైఖరి మాత్రం మారలేదు. తాపాయి విలువ తగ్గింపు విషయంలో దేశీయాంగ శాఖ మంత్రి నందా అనుకున్నంత ఉత్సాహపూరితమైన సహకారం లభించలేదు ఆమె భావించినందువల్ల గడచిన జూన్ నెల ఎండి, శ్రీ నందా నుంచి విడదీయనే భావం బలపడింది. [illegible] తగిన విషయాలేమీ లేవు, శ్రీ నందా రాజీనామా యివ్వక పోయినా, శ్రీ కామరాజ తమ సూచనకు కాదన్నారు. [illegible] శ్రీ నందా రాజీనామా యివ్వక పోయినా, శ్రీ కామరాజ తమ సూచనకు కాదన్నారు. ప్రధాని అర్థికమంత్రికి సీనియర్ రాయబారి పదవిని ఇవ్వజూపినట్టు కూడా తెలిసింది.

మంత్రివర్గ పునర్నిర్మాణ విషయంలో యుద్ధాన్తే చాలా మంది ఆకర్షించబడినట్టికే గడచినవారం విజయం ఏమి జరిగిందో గ్రహించడం, ఎందరు లాగారో, ఎంత మంది ఒత్తిడి చేశారో గుర్తించడం కుతూహలం కలిగిస్తుంది.

* * *

శ్రీ నందా దేశీయాంగశాఖ నుంచి వైదొలగడానికి సంబంధించినంత వరకు ప్రధాని మనస్సు స్పష్టంగానే ఉంది. గడచిన జనవరిలో ప్రధాని తన మంత్రి వర్గాన్ని నిర్మించేటప్పుడు, శ్రీ నందాను పోస్టు ఏదో లేని మంత్రిగా పుంచ దలచింది. కాని, తనకు ఇష్టం లేక పోయినా, శ్రీ కామరాజ కోరికను అనుసరించి, అతని గౌరవనీయమైన పోర్ట్‌ఫోలియోనే నిర్వహించుకొచ్చింది. నెలలు గడచినప్పటికీ నందా విషయంలో ప్రధాని వైఖరి మాత్రం మారలేదు. తాపాయి విలువ తగ్గింపు విషయంలో దేశీయాంగ శాఖ మంత్రి నందా అనుకున్నంత ఉత్సాహపూరితమైన సహకారం లభించలేదు ఆమె భావించినందువల్ల గడచిన జూన్ నెల ఎండి, శ్రీ నందా నుంచి విడదీయనే భావం బలపడింది. [illegible] తగిన విషయాలేమీ లేవు,

రాష్ట్ర వార్తలు

అగ్నిప్రమాదాల నివారణ చర్యలు

గుంటూరులో అగ్నిమాపక శాఖాధికారి వివరణ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

గుంటూరు, నవంబరు 10: భారత దేశంలో అగ్నిప్రమాదాలు నానాటికి హెచ్చు పెళ్లు అగ్రత్తవల్ల జరిగేవేనని అగ్నిమాపక డిపార్టుమెంట్ డివిజనల్ ఆఫీసర్ శ్రీ పి. హెచ్. నారాయణమూర్తి ఇటీవల ఇక్కడ రోటరీ క్లబ్‌లో ఏర్పాటైన సభలో పాల్గొన్నారు. సభకు శ్రీ గద్దె పిరంధామయ్యగారు అధ్యక్షత వహించారు. కార్యదర్శి శ్రీ టి. వాసుదేవ్ షణ్ముఖేశ్వరరావు స్వాగతం చెప్పారు. శ్రీ సత్యనారాయణమూర్తి 'అగ్నిప్రమాదాలకు సిద్ధపడుతుంటే" అనే అంశంపై ప్రసంగిస్తూ అన్నారు: "ప్రత్యేకించి ఇళ్లలో అగ్నిప్రమాదాల ముఖ్యమైనది. అది పరిమితి మీద మనం చేయగల్గింది లేదు. అగ్నిప్రమాదాలు కాకుండా నిరోధించాలి.

పిల్లలకు, గృహాలకు నిప్పు అంటుకోకుండా జాగ్రత్తపడడం, పెట్రోలువల్ల ప్రమాదాలు సంభవించడం, విద్యుచ్ఛక్తివల్ల ప్రమాదాలు ఏర్పడడం మనం చూస్తున్నాం. ఈ విధంగా అగ్ని ప్రమాదాలు జరుగుతున్నాయి. భారత దేశంలో గ్రామీణ ప్రాంతాలు 75 శాతం పేదవారు. వారు పంట పండిస్తే, టాక్సు మొదలైనవి తెచ్చుకొని ఒక దగ్గరే పంట చేసుకొనే స్థితిలో లేరు. పశువులు, కంపలు తెచ్చుకొని పంట దాచుకొంటారు. అద్దెవా కొందరికి పంటలు వుండవు. ఆరుబయట పొయ్యి పెట్టుకొని ఆకులతోను, కంపలతోను వండుకొంటారు. పంట చేసుకోవాలనే ఆతృత కారణం ఈ పేద వర్గాలు జాగ్రత్త చర్యలు గురించి ఆలోచించే అవకాశం లేదు. అరుబయట వంట చేసుకోవడంవల్ల కిందపడిన నిప్పు మొదలైనవాటిని ఏరుకొనడానికి పశువులు, కోళ్లు మొదలైనవి చేరతాయి. అవి ఈ మెతుకులు తినడంవల్ల వాటిలో నిప్పు కూడా వుండి ప్రమాదాలు సంభవించడానికి కారణమవుతున్నది. అంతేగాక నగరం కాలిన రోజుల్లో మారులో పెట్టే ఆహారాలకు కూడా ప్రమాదం వున్నది. అజాగ్రత్తవల్ల ఎవరికి వారే అగ్నిక్షేత్రవనాడ ప్రమాదాలు విలోకించడానికి వీలు అవుతుంది. అగ్నికీలలు వాయువు పోకైతే ఎవరూ లక్షలేరు. ఇందుకు ప్రభుత్వంవారు అగ్నిబాధ లేని గృహనిర్మాణ పథకాలను చూపిస్తున్నారు. ఇండ్లు 'అగ్ని ప్రమాదానికి గురియైనప్పుడు మనం వాటిని నీటితో ఆర్పి చల్లార్చడం పద్ధతిగా అనుసరిస్తాము. ఇదే పాతపద్ధతి. రసాయనాలు [illegible] శ్రేయస్కరం.

[illegible] ఆర్పి [illegible] ఉపయోగించాలి. పిల్లలు మంచం కిందగా రాకుండా చేయడానికి [illegible] ఉపయోగించాలి. అగ్నిప్రమాదం సంభవించినప్పుడు మనం ఆదుకొనే రాకుండా చేయడానికి [illegible] అని అగ్నిమాపకశాఖ వారిపక్షాన వుంటాయి.

విద్యుచ్ఛక్తివల్ల జరిగే అగ్నిప్రమాదాలు [illegible] వల్ల సంభవిస్తాయి. ఈ ప్రమాదాలు సంభవించినప్పుడు మెరుపులు [illegible] తప్పుడు విద్యుత్ స్థంభాలు [illegible] పీరు పాడుకూడదు. ప్యూజ [illegible] ఏర్పాటు చేయాలి" అని శ్రీ సత్యనారాయణమూర్తి వివరించారు.

శ్రీ పూనూరు షణ్ముఖేశ్వరరావు [illegible] చేశారు.

గుంటూరులో కవితాగోష్ఠి

గుంటూరు, నవంబరు 5: ఇక్కడగుంటూరు ఇంజినీర్ కార్యాలయంలో ఇటీవల [illegible] జరిగింది. శ్రీ కొల్లా శ్రీకృష్ణ [illegible] అధ్యక్షత వహించారు. శ్రీ జవిలి [illegible] స్వాగతం పలికారు. శ్రీ ఉల్లి [illegible] తాన రచించిన రామాయణ శతక [illegible] పద్యాల గానం చేశారు. శ్రీ [illegible] పద్మనాభమూర్తి తాను రచించిన [illegible] కీర్తనలు, అంద కావ్యనంపుటిమంచి [illegible] పద్యాలు శ్రావ్యంగా గానం చేశారు. [illegible] సందర్భోచిత వర్ణన చేశారు.

గుంటూరు ఫ్రెండ్స్ క్రిస్టియన్ క్లబ్

గుంటూరు, నవంబరు 9: సాయంత్రం ఫ్రెండ్స్ క్రిస్టియన్ క్లబ్ సమావేశం [illegible] క్లబ్ [illegible] జరిగింది. 19[illegible]7 సం [illegible] ఈ క్లబ్ వారితో మానవ కార్యక్రమాలు నిర్వహించుకొంటుంది.

[illegible] అధ్యక్షుడు: శ్రీ తెల్లాకుల కోటయ్య, ఉపాధ్యక్షుడు: శ్రీ ఆర్. వి. ఎస్. [illegible], కార్యదర్శి: శ్రీ చిలుకూరి శివ [illegible], సంయుక్త కార్యదర్శులు: శ్రీమతి [illegible] రాజులు, శ్రీ పచ్చిపులుసు రాజులు [illegible], కోశాధికారి: శ్రీ కొత్తపాము వెంకట [illegible].

[illegible] శ్రీ జి. వి. ఆర్. గుప్త, ఎం. సదానందరావు, జి. వాసులింగేశ్వరరావు, కోట నారాయణరావు, జి. వి. జి. కృష్ణమూర్తి, నేలపాటి గోపాలకృష్ణ, షేక్ ఇబ్రహీం, ఎం. వి. పి. సత్యనారాయణ, చక్కా రామమోహనరావు, సుబ్రహ్మణ్య కృష్ణప్రసాద్ వివిధ విభాగాలను ఎన్నుకున్నారు.

శ్రీ పిడుగు బాలకోటయ్య

బంగారు, నవంబర్ 6—స్థానిక మునిసిపల్ కమిషనర్ అసిస్టెంట్ కమిషనర్ శ్రీ పిడుగు బాలకోటయ్య, అనకాపల్లి మునిసిపల్ చైర్మన్‌గా ఎన్నికైనందుకు సందర్భంలో నిన్న మునిసిపల్ కార్యాలయంలో పట్టణ కమిషనరు శ్రీ శేషాచలం ఆధ్యక్షతన విడ్కోలు పార్టీ చేశారు. సర్వశ్రీ కొల్లా సుందరం సత్యనారాయణమూర్తి, కొత్త వర్తి వలసింహరావు, పమ్మాల వేణు గోపాలరావు, గోవాడ వీరేశ్వరరావు, యస్. అంకమ్మరావు ప్రసంగించారు. (స్వ.వి.)

ధరలను అదుపులో ఉంచలేని ఆహార ధాన్యాల వాణిజ్యసంస్థ

శ్రీ విజయభాస్కరరెడ్డి విమర్శ

(స్వకీయ విలేఖరి)

కర్నూలు, నవంబర్ 12—దేశంలో వివిధ స్థాయిలలో సహకార సంస్థలు స్వయంగా అభివృద్ధి చెందడానికి ఆహార ధాన్యాల వాణిజ్య సంస్థ వంటి స్వతంత్రప్రతిపత్తిగల సంస్థలను ప్రత్యేకించి వ్యవసాయ రంగంలో ప్రారంభించడం ఒక పెద్దగా తయారయిందని కర్నూలుజిల్లా పరిషత్ అధ్యక్షులు నిన్న ఇక్కడ చెప్పారు.

స్థానిక హనుమాన్ సహకార స్టోర్సువారి ఆధ్వర్యంలో జరిగిన సహకార వారోత్సవాల ముగింపు ఉత్సవంలో ఆయన ప్రసంగించారు.

అత్యవసర ఆహార ధాన్యాల ధరలను అదుపులో పెట్టడంలో ప్రజలు ఆశించిన విధంగా అది వ్యవహరించలేక పోయిందని వివరించ్చారని ఆయన చెప్పారు.

ఆహార ధాన్యాల వాణిజ్య సంస్థ ఏర్పడక ముందు అక్కుళ్లు క్వింటాల్ 58 రూపాయలకు అమ్మడం జరిగింది. ఆహార ధాన్యాల వాణిజ్య సంస్థ ఏర్పడిన అనంతరం క్వింటాల్ 82 రూపాయలకు అమ్మకం చేయడం జరుగుతున్నది. సంస్థకు నెలిన నిర్వహణ ఖర్చులు ఉద్యోగుల పెద్ద జీతాలు చిల్లర ధరలే ఈ మితిమీరిన పెరుగుదలకు కారణం. మార్కెటింగ్ సహకార సంస్థలు ఆహార ధాన్యాల వాణిజ్యాన్ని బాగా నిర్వహించి ఉండే పక్షం అభిప్రాయాన్ని శ్రీ విజయ భాస్కర రెడ్డి వ్యక్తపరచారు.

సామాన్య ప్రజకు తల బరువుగా ఉన్నందునను ఆహార ధాన్యాల వాణిజ్య సంస్థను వెంటనే రద్దుచేయవలసిందిగా విజ్ఞప్తిచేశారు.

హనుమాన్ స్టోర్సు అధ్యక్షులు శ్రీ రామలింగయ్య స్వాగతం పలికారు.

సహకార సంస్థలకు అనధికారుల ఎన్నికలను అనధికారులే నిర్వహించుకోవాలి, డిపార్టుమెంటు అధికారులు నిర్వహించడం వల్ల వివిధ స్థాయిలలో సహకార కార్యక్రమం మధ్య సుటా తగాదాలు ఏర్పడక తప్పడంలేదని శ్రీ పల్లి కేశవరావు చెప్పారు.

కర్నూలు సహకార సంఘాల సంయుక్త రిజిస్ట్రారు శ్రీ ఎస్. శ్రీనివాసరెడ్డి, శాసన మండలి సభ్యుడు శ్రీ పలాది రామయ్య కూడా ప్రసంగించారు.

సింబాలిరెడ్డి వందన సమర్పణ చేశారు.

విశాఖపట్నంలో పోయిన 20 తుపాకులలో 18 అధికారుల స్వాధీనం

(స్వకీయ విలేఖరి)

విశాఖపట్నం, నవంబర్ 12: ఈ నెల మొదటి తేదీన 'మోహిది ఎమ్యూనిషన్ స్టోర్సు' నుంచి ఎత్తుకుపోయిన 20 తుపాకులలోను ఇంతవరకు 13తుపాకులు అధికారులకు లభించాయి.

నవంబర్ మొదటి తేదీన కేంద్ర ప్రభుత్వ తపాలా కార్యాలయం వద్ద కాల్పులు జరిపిన అనంతరం ఒక గుంపు "మోహిది ఎమ్యూనిషన్ స్టోర్సు"పై దాడిచేసి తలుపులు బద్దలుకొట్టి 20 తుపాకులు మరియు గల పరికరాలను ఎత్తుకుపోయారు. మేందు గుండు సామగ్రి ఏమీ పోలేదని అధికారులు పేర్కొంటున్నారు.

రాజమండ్రిలో ఉక్కు ఫ్యాక్టరీ ఉద్యమం

రాజమండ్రి, నవంబరు 11: స్థానిక అఖిలపక్ష కమిటీ అధ్వర్యాన, ఈ నెల 1 వ తేదీ నుంచీ సాగుతూ వచ్చిన నిరాహార దీక్ష దశాల వారీగా సాగుతూనే వున్నది. నిన్న శ్రీ మెండా వీరాస్వామి మరి ముగ్గురూ ఈ నిరాహార దీక్షలో ప్రకాశం విగ్రహంవద్ద శిబిరంలో కూర్చున్నారు. అఖిలపక్ష రాష్ట్ర కమిటీ అధ్యక్షులు శ్రీ తెన్నేటి విశ్వనాథం వీరిని చూచివెళ్లారు.

రెండు మూడు పాసింజరు రైళ్లూ, ఒకటి రెండు గూడ్సు బండ్లూ సాయుధ పైనిక రక్షణతో అటూ ఇటూ నడిచాయి. (స్వ.వి.)

శ్యాంప్రసాద్ ముఖర్జీ మెమోరియల్ చెడుగుడు పోటీలు

విజయవాడ, నవంబర్ 2: డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ మెమోరియల్ చెడుగుడు పోటీలు అక్టోబర్ 20, 21, 22 తేదీలలో తాలూకాలోని వర్రచివరి గ్రామంలో జయప్రదంగా నిర్వహింపబడ్డాయి.

22 వ తారీఖు సాయంత్రం జరిగిన బహిరంగ సభలో జన సంఘ నాయకులు శ్రీ కొమరగిరి కృష్ణమోహనరావు ఈ పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులు ప్రదానం చేశారు. విన్నర్సుగా రాజా టీము (పెద పాలెం), రన్నర్సుగా భావన్నారాయణ టీము (భావకేవర పల్లి) ఛాంపియన్ మెడల్సు స్వీకరించారు.

శ్రీయుతులు బిండెట్టి కృష్ణారావు (ప్రచారక) మేమూరి సుబ్బారావు (మంటపాల) గారలు బహుమతులు స్వీకరించారు.

సభకు శ్రీ భోగాది ఆంజినేయులు అధ్యక్షత వహించారు. శ్రీయుతులు భోగాది వెంకటేశ్వరరావు, పి. నాగేశ్వరరావు ప్రసంగించారు.

శ్రీయుతులు భోగాది వెంకటస్వామి, భోగాది నారాయణమూర్తి, మహేంద్ర భాస్కరరావు, భోగాది రామమోహనరావు గారలు ఆటల పోటీలను జయప్రదంగా నిర్వహించారు.

ఆంధ్ర ప్రాంతానికి సౌమ్యం తరలింపు

రాష్ట్ర సంయుక్త సోషలిస్టుపార్టీ కార్యదర్శి విమర్శ

("ఆంధ్ర పత్రిక ప్రతినిధి")

గుంటూరు, నవంబరు 9: విజయవాడ తదితర కేంద్రాలలో సైన్యాన్ని ఎందుకు దిగుమించారో గుర్తుపెట్టుకోవాలి. రాష్ట్ర సంయుక్త సోషలిస్టు పార్టీ కార్యదర్శి శ్రీ తుమ్మల వెంకటరత్నం నిన్న ఇక్కడ పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు. సైనిక ప్రదర్శనవల్ల ప్రభుత్వం ప్రజోద్యమాలను అణచాలనుకొంటే పొరపాటు కాగలదని శ్రీ చౌదరి హెచ్చరించారు.

గతకొద్దిరోజులుగా ఎక్కడైనా హింసాకాండ జరిగినట్లయితే భాద్యతపోలీసుశాఖ, కాంగ్రెస్ నాయకులదేనని శ్రీచౌదరి ఆ ప్రకటనలో వివరించారు. ప్రజలు ఆగ్రహావేశంతో పంజాబ్ రెడ్డివిగ్రహం ధ్వంసం చేసి వుండవచ్చని ఆయన వివరించారు.

ప్రభుత్వ ఆసక్తి నష్టం కల్గించాలని ప్రజలు భావించరని, పోలీసులు వ్యవహరించే తీరుమీదట్టే ప్రజలు నిగ్రహం ఆధారపడి వుంటుందని శ్రీ చౌదరి పేర్కొన్నారు.

జనసంఘ నాయకుని సూచనపై విమర్శ

గత కొద్దిరోజులుగా అన్నలకు వాటిల్లిన నష్టాన్ని ఎస్. ఎస్. పి. నాయకులు నుంచి, వామపక్షాల నాయకుల మంచి రాబట్టాలని జనసంఘం నాయకుడు శ్రీ జి. వై. వారాయణ సూచించడం విస్మయం కల్గిస్తున్నదని గుంటూరుజిల్లా సంయుక్త సోషలిస్టు పార్టీ కార్యదర్శి శ్రీ నంబూరి సుబ్బారావు ఒక పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు. హింసాకాండకు ఎస్. ఎస్. పి., వామపక్షాల నాయకులు బాధ్యులని శ్రీ నారాయణ భావిస్తున్నట్లున్నదని, ఈ విషయం బుజువు చేయవలసిందని శ్రీ సుబ్బారావు సవాలుచేశారు.

అక్టోబర్ 31 వ గుంటూరుబంద్‌కు తాము పిలుపు నివ్వలేదని, ఆరోజున జరిగిన సంఘటనలదృష్ట్యా వాస్తవానికి నవంబర్ 2 వ తేదీ బంద్‌ను విరమించామని శ్రీ సుబ్బారావు తెలియజేశారు.

గుంటూరులో నవంబర్ 1, 2 తేదీల్లో లాటీలు పుచ్చుకొని వీధులలో తిరిగిన జన సంఘం, కాంగ్రెసోళ్లవారు అక్టోబర్ 31 వ తేదీన ప్రభుత్వ రికార్డులు, కార్యాలయాలు దగ్ధమైనప్పుడు ఏమయ్యారని శ్రీ సుబ్బారావు ప్రశ్నించారు.

అక్టోబర్ 31 వ తేదీన జరిగిన అరిక కాల్పులు గురించేగాక, లక్ష్మీపురం గురించి జరిగిన వ్యాపారంగాక ఒకరోజులాటి శ్రీ సుబ్బారావు కోరారు.

గుంటూరు పట్టణ కాంపౌండర్ల యూనియన్

గుంటూరు, నవంబరు 9: గుంటూరు పట్టణ కాంపౌండర్స్ యూనియన్ సర్వ సభ్య సమావేశం నిన్న ఇక్కడ న్యూసిటీ టాకీస్‌లో శ్రీ ఎ. హనుమంతరావు అధ్యక్షతన జరిగింది. ప్రధాన కార్యదర్శి శ్రీ వి. రామారావు 1966—67 సంవత్సరానికి కార్యవర్గం ఎన్నికలను నిర్వహించారు. ఈ క్రింది వారు ఎన్నికయ్యారు.

సర్వశ్రీ కె. దుర్గా నాగేశ్వరరావు (అధ్యక్షుడు) జి. హనుమయ్య (ఉపాధ్యక్షుడు) ఎన్ లింగయ్య (కార్యదర్శి) జి. వి. రమణారావు కోశాధికారి) డి. ఆర్. కె. శాస్త్రి, ఎన్. కోటేశ్వరరావు, కె. ప్రసాదరావు, ఆర్. శామ్యూల్ జాన్ (కార్యవర్గ సభ్యులు), శ్రీ ఎం శంకర్ వందన సమర్పణ చేశారు.

ఆడవికొలను రైతు సంఘం

అడవికొలను, నవంబర్ 7—అడవికొలను రైతు సంఘానికి ఈ క్రింది వారిని కొత్త కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకొన్నారు అధ్యక్షుడుగా శ్రీ నిమ్మల సింహాచలం, ఉపాధ్యక్షుడుగా శ్రీ వడ్డి లక్ష్మణస్వామి, కార్యదర్శి శ్రీ నిమ్మల మస్తాన్‌రావు. సభ్యులు: శ్రీయుతులు నిమ్మల పూర్యారావు, యర్రా సత్యనారాయణ, నిమ్మల వెంకట్రామయ్య, వల్ల లక్ష్మయ్య, చేమూరి సంగారావు, నిమ్మల నారాయణరావు.

రైతులకు ఎరువులనూ క్రిసంహారక అవుషధాలను పంపిణీలో సవ్యంగా చేయాలని ప్రభుత్వాన్ని కోరుతూ వారు తీర్మానించారు. అయిదవ ఉక్కు కర్మాగారాన్ని విశాఖపట్నంలోనే నెలకొల్పాలని కోరారు.

రామచంద్రపురం బీమా ఏజెంట్ల సంఘం

రామచంద్రపురం, నవంబర్ 7—రామచంద్రపురం జీవిత బీమా ఏజెంట్ల సమస్యను శ్రీ కె. సూర్యనారాయణ అధ్యక్షతను జరిగింది. రామచంద్రపురం జీవిత బీమా ఏజెంట్ల సంఘాన్ని ఏర్పాటుచేసి ఈ క్రింది వారిని కార్యవర్గానికి ఎన్నుకొన్నారు. అధ్యక్షుడు: శ్రీ ఎస్. బి. వాయుడు, ఉపాధ్యక్షుడు—శ్రీ కె. వీరరాజు, కార్యదర్శి శ్రీ బి: హెచ్. సత్యనారాయణ, సంయుక్త కార్యదర్శి. శ్రీ బోడా సూర్యనారాయణమూర్తి, కోశాధికారి శ్రీ టి. ఎ. రామరెడ్డి మరి ఆరుగురు కార్యవర్గ సభ్యులు.

—:o:—

హైదరాబాదు, నవంబరు 12 :— రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ ఈనెల 14 పాయంత్రం విమానంలో ఢిల్లీ తిరిగి వెళ్లారు.

ఉక్కు ఫ్యాక్టరీ సాధనకు శాంతి ఉద్యమం

కృష్ణాజిల్లా స్వతంత్రపార్టీ కార్యవర్గ తీర్మానం

విజయవాడ, నవంబరు 9—ఆంధ్రుల వ్యయమైన రీవ ఉక్కు కర్మాగార కోర్కె నెరవేరేవరకూ ప్రజాందోళనను శాంతియుత పద్ధతులపై సాగించవలసిందిగా ప్రజలను కోరుతూ కృష్ణా జిల్లా స్వతంత్ర పార్టీ కార్యవర్గం తీర్మానించింది.

విజయవాడ తాలూకా గుంటుపల్లి గ్రామంలో శ్రీ చల్లగుళ్ల నాగభూషణం అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో "నిజాలలో ఉక్కు కర్మాగార స్థాపనకై యావదాంధ్ర దేశంలో సాగుతున్న చరిత్రాత్మకమైన ప్రజా పోరాటములో పాల్గొన్న ఆంధ్ర ప్రజానీకానికి ముందుగా మార్గదర్శకులై సాయకత్వం వహించిన ఆంధ్ర విద్యార్థులను అభినందిస్తూ కాంగ్రెసు ప్రభుత్వ తుపాకీ గుండ్లకు బలి అయి అమరులు దాసిన వీరులకు జోహార్లు అర్పిస్తూ" తీర్మానించారు.

విశాఖపట్టణమే అన్ని విధములా అనువైన స్థలమని ఆంగ్లో అమెరికన్ నిపుణుల బృందము సిఫారసుచేసి ఒకటిన్నర సంవత్సరములు గతించినప్పటికి అవసరమైన ప్రకటన చేయకుండా జాప్యంచేస్తూ ఆంధ్ర ప్రజల తీవ్ర అసంతృప్తికి కారణమై 25 మంది నిండు ప్రాణాలను బలిగొన్న కాంగ్రెసు ప్రభుత్వ చర్యను గర్హిస్తూ తీర్మానించారు.

కేంద్ర ప్రభుత్వ వైఖరి అనేక అపోహలకు తావిస్తూ గతంలో వలె ఈ సారి కూడా ఆంధ్రులకు అన్యాయం కలుగనేమోనని భయాందోళనలు కలుగచేయుచున్నాయి. కాబట్టి కేంద్ర ప్రభుత్వం వెంటనే నిపుణుల నివేదిక ప్రకారం విశాఖలోనే అయిదవ ఉక్కు కర్మాగారం స్థాపింపబడునని హామీ యిస్తూ ప్రకటన చేయవలసిందిగా కోరుతూ తీర్మానించారు.

ఆంధ్రుల న్యాయమైన ఈ హక్కును సాధించటంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పూర్తిగా విఫలమవటమే కాక ముఖ్యమంత్రి ప్రజ కిచ్చినహామీ వమ్మయి పోయి ప్రజలను మోసగించింది కాబట్టి ఆంధ్రప్రదేశ్ మంత్రి వర్గం వెంటనే రాజీనామాలు యిచ్చి తమ నిజాయితీని రుజువు చేసుకోవలసిందిగా కోరుతూ మరొక తీర్మానం చేసింది.

ఆచార్య రంగా 67 వ జన్మ దినోత్సవ సందర్భంగా ఆయనకు హృదయ పూర్వక అభినందనలు అందిస్తేసింది.

రైతులు తమ వ్యవసాయ అవసరాలైన పరికరాలు పొగాకునారు వరిగడ్డి వంట చెరుకు తెచ్చుకొనేటప్పుడు తాము పండించిన సరుకును అమ్ముకోటానికి మార్కెట్టుకు తీసుకొనిపోయేటప్పుడు ఎరువులను తగుపాళ్లలో బేలిబ్బలో సహా తెచ్చుకుంటున్నప్పుడు పర్మిటీయ పొగాకు సెంట్రల్ ఎక్సైజు వారు నిర్ణయించిన వర్గతిలో మార్కెట్టుకు తీసుకుని వెళ్లుతున్నప్పుడు చెక్‌పోస్టు అధికారులు క్షేత్రాంగాన్ని రక్షణ పేరిట అడ్డగించి అనేక అవస్థలకు గురి చేస్తున్నారని వివరించి వాటిని తొలగించవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతూ మరో తీర్మానం చేశారు.

కృష్ణా జిల్లా ఎస్. ఎస్. పి. తీర్మానం

విజయవాడ నవంబరు 8: కేంద్రంలోనూ రాష్ట్రంలోనూ ఉన్న ఆంధ్రమంత్రులు శాసన సభ, పార్లమెంటు సభ్యులు ప్రతిపక్ష సభ్యులు వెంటనే రాజీనామా చేసి విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ సాధించే వరకు శాంతియుత పోరాటాన్ని సాగించవలసిందిగా కోరుతూ యిక్కడ పార్టీ కార్యాలయంలో సమావేశమైన కృష్ణా జిల్లా సంయుక్త సోషలిస్టు పార్టీ తీర్మానించింది.

శ్రీ జి. విశ్వేశ్వరరావు అధ్యక్షతన జరిగిన యీ సమావేశంలో విశాఖఉక్కు ఫ్యాక్టరీ ఉద్యమంలో పోలీసు కాల్పులకు గురియై మరణించిన వారికుటుంబాలకు నష్ట పరిహారం చెల్లించాల్సిందని, పోలీసు కాల్పులపై న్యాయ విచారణ జరిపించాలని కోరుతూ తీర్మానించారు.

నావిలాల అభ్యర్థన

హైదరాబాద్, నవంబరు 10: అంగ్లో అమెరికన్ నిపుణులసంఘం సూచనమేరకు విశాఖపట్నంలో నాల్గవప్రణాళికలో 5 వ ఉక్కు కర్మాగారం ఏర్పాటు చేయగలమని ప్రకటన చేయటానికి ప్రధాని లోకసభలో చేసిన ప్రకటనలో వివరించినందుకు నిరాశగా ఆంధ్రసభ్యులందరూ మూకవుమ్మడిగా రాజీనామా చేయాలని, అట్లాగే పార్లమెంటులోని ఆంధ్రసభ్యులు మూక వుమ్మడిగా రాజీనామా చేయాలని కోరుతున్న తీర్మానాన్ని శాసనసభలో ప్రతిపాదించాలని శ్రీ నావిలాల గోపాలకృష్ణయ్య సంకల్పించారు.

విద్యార్థులకు సాంఘిక బాధ్యత తెలియచెప్పాలి

ఏడ్వ విద్యాలయాల అధ్యాపక సమాఖ్య మహాసభలో డి. ఎస్. కొఠారీ సూచన

న్యూఢిల్లీ, నవంబరు 12: సాంఘిక బాధ్యతను గుర్తించి, సమాజానికి తాము ఋణపడిఉన్నామన్న భావం విద్యార్థులకు కలిగించవలసిందిగా విశ్వవిద్యాలయాల వికాశాల సంఘం అధ్యక్షులు డా. డి. ఎస్. కొఠారీ దేశంలోని అధ్యాపకులకు విజ్ఞప్తి చేశారు.

విజ్ఞానాభివృద్ధి, విద్యలో ఒక భాగం మాత్రమేనని కూడా ఆయన నిన్న ఇక్కడ అఖిల భారత విశ్వవిద్యాలయాల, కళాశాల అధ్యాపక సంఘాల సమాఖ్య తృతీయ వార్షిక మహాసభలో ప్రసంగిస్తూ అన్నారు.

అభివృద్ధి చెందిన దేశాలతో పోల్చినూస్తే మనదేశంలో విద్యాభివృద్ధి ఆర్థిక కారణాల వల్ల కుంటుపడినదనీ, అధ్యాపకులు దీక్షతో కృషిచేసి, ఈ కొరతను తీర్చాలనీ, డా. కొఠారీ సూచించారు. అధ్యాపకులు దీక్షతో నిజాయితీతో పనిచేయడం కూడా ఉత్తమ విద్య లక్షణ మన్నారు.

రెండులోజులపాటు కొనసాగుతున్న ఈ మహాసభలో దేశంలోని అన్ని ప్రాంతాలకు చెందిన అధ్యాపకులు పాల్గొంటున్నారు.

ప్రస్తుతం భారతదేశం పరిశోధన, ఉన్నత విద్యకై పంచవర్షానికి పదిశాతం నుంచూరు. 10 శాతం ఖర్చు చేస్తున్నదనీ, అమెరికా రు. 2 వేలు ఖర్చు చేస్తున్నదని డా. కొఠారీ వివరించారు.

మహాసభలో ముఖ్య అతిథిగా పాల్గొన వలసిన కేంద్ర ప్రణాళికలమంత్రి శ్రీ అశోక్ మెహతా హాజరుకాలేకపోయారు. ఆయన ఒక సందేశం పంపుతూ, విశ్వవిద్యాలయాలలో క్రమశిక్షణ లోపించడానికి కారణమవుతున్న విద్యార్థుల అశాంతిమీగార్చి పరిశీలించవలసిందని మహాసభను కోరారు. విద్యాసంస్థలలో ఉద్రిక్తతను తగ్గించి, శాంతియుతమైన వాతావరణం సృష్టించడానికి అధ్యాపకులు చేయగలిగింది ఎంతైనా ఉన్నదని కూడా పేర్కొన్నారు.

పంజాబ్ విశ్వవిద్యాలయం మాజీ ఉపాధ్యక్షుడు, ప్రణాళిక సంఘం తాలూకు విద్యానిష్ణాతుల సలహాదారుడు అయిన డా. ఎ. సి. జోషి మాట్లాడుతూ, విద్యార్థులలోని అశాంతి వాతావరణం సమాజంలోని అశాంతి ప్రతిబింబమేనని చెప్పారు.

విశ్వవిద్యాలయాలు, కళాశాలలు, మారుతున్న అవసరాలకు అనుగుణంగా పరివర్తనం చెందుకోవలసి అవసరమున్నదని అభిప్రాయపడ్డారు.

"దేశంలో అనివార్యమైన పాలసీలు, రాజకీయ కక్షలను ఎదుర్కోగలిగినందుకు ఉన్నత విద్యావ్యవస్థలో ఎలాంటి కార్యాచరణ అవసరమో మనం పరిశీలించాలి." అని ఆయన పేర్కొన్నారు.

అధ్యాపకసంఘం అధ్యక్షుడు డా. ఎ. సి. మజుందార్ ప్రసంగిస్తూ, విశ్వవిద్యాలయాల విరాళాల సంఘం ఏటా వైస్‌చాన్సలర్‌లను, అధ్యాపకులను, విద్యార్థులను సమావేశపరచి, ఆరవారికలు లేకుండా ఒకరి అభిప్రాయాలు ఒకరు తెలుసుకోగలిగే అవకాశం కల్పించటం అవసరమన్నారు.

సమాఖ్య అధ్యక్షుడు శ్రీ ఎం. ఎం. లక్రకర్తి మాట్లాడుతూ, విశ్వవిద్యాలయాల, కళాశాలల అధ్యాపకుల జీతాలస్కేళ్లను సవరిస్తూ, కేంద్ర విద్యశాఖ ఈ సంవత్సరం ఏప్రిల్ నెలలోపల చేసిన ప్రతిపాదనలను పరిశీలించి తగిన చర్యలు తీసుకోవటం రాష్ట్రాల బాధ్యతగా ఉన్నదనీ అన్నారు.

"తెలుగులో ఛందస్సు కవిత్వం"

ఉత్తమ రచనలకు బహుమతి

పథకం: 16 61కు ప్రదేశ్ సాహిత్య అకాడెమీ నిర్ణయం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, నవంబరు 10 — తెలుగు గ్రంథాలను [illegible] సాహిత్య అకాడెమీ 12 [illegible] పథకం [illegible] 1966—67కి ఈ క్రింది విషయాలపై [illegible] గ్రంథాలకు బహుమతులు ఇవ్వాలని నిర్ణయించారు.

(1) తెలుగులో తొలి కవిత్వం—తొలి ఏడు వెంకటకవుల రచనలతో సహా 1920 వాటికి, గల రచనల గురించి.

(2) 1900 సంవత్సరం వరకు గల ఆంధ్ర కావ్యాలలో ఉపమానాలు అనే విషయం.

ఈ పై రెండు విషయాలపై గ్రంథాలు ఏవురికన్నైన రచనలకై ఉండాలి. ఒక్కొక్క రచనకు రెండు ప్రతులు అందజేయబడాలి. డిసెంబరు 31వ తేదీలోగా రచనలు పంపాలి.

గౌలిగూడ టెలిఫోను ఎక్స్‌ఛేంజి విస్తరణ

హైదరాబాద్, నవంబరు 12: హైదరాబాద్ టెలిఫోను ఎక్స్‌ఛేంజిని మరో 2100 లైనులకు విస్తరించే కార్యక్రమం కొనసాగుతోందనీ, కొత్త లైనులలో వర్షాకు 1967 ఏప్రిల్ ఆఖరుకు ఆరంభం కాగలదని తెలుస్తోంది. ఈ విషయం, హైదరాబాద్ టెలిఫోను డిస్ట్రిక్టు మేనేజరు విలేకరులకు తెలియజేశారు.

ఈ విస్తరణ వలన గౌలిగూడ ఎక్స్‌ఛేంజి ప్రాంతం ప్రజలకు మంచి సదుపాయం కలుగుతుంది. 1965 స్థిరపరినుంచి ఆ ప్రాంతంవారు టెలిఫోనులకోసం నిరీక్షిస్తున్నారు.

దీపావళి బాణసంచా: రెండు గృహాల దగ్ధం

రాజమండ్రి, నవంబర్ 10: ఆర్యపురంలో గోదావరి గట్టుపై వేలువున్న రెండు తాటాకు ఇళ్ళు పిల్లలు కాల్చి వదలిన సిపింగీలవల్ల కాలి దగ్ధమయిపోయినాయి. ఇంట్లో సామాను అయిలకు రిచ్చుకుడు లేవన వ్యక్తి కూడా కలుగలేదు. చుట్టు ప్రక్కలవారు అగ్నిమాపక దళం వారి చేసి మంటలు నార్పారు. (స్వ.)

హైదరాబాద్, నవంబర్ 9: కాకినాడ పట్టణంలో కలరావ్యాధి వ్యాపించినట్లు నేడు వార్తలు అందాయి. ఈ వ్యాధి పలితంగా 9 మంది చనిపోయినట్లు తెలుస్తున్నది.

పొగాకు ఒక వాణిజ్యపంట

అధిక లాభాలను పొందడానికి

సిబా కీటకసంహారిణులను వాడండి

డిమెక్రాన్ 100
సుమాన్ 100 ఇసి
కోసాన్
కుమాన్

సిబా ఆఫ్ ఇండియా లిమిటెడ్,
పెస్టిసైడ్స్ డివిజన్,
పోస్టు బాక్సు 479, బొంబాయి-1

CIBA

CIBA 66/145 TEL

1. పారం కెమికల్స్, పట్టం నిజాం, గుంటూరు & రామసుబ్బయ్యవీధి, నెల్లూరు.
2. మహా ఎంటర్‌ప్రైజెస్, సాంబమూర్తి రోడ్, విజయవాడ—3. & హైదర్‌గూడ, హైదరాబాద్.

మాచర్ల సిమెంటు కంపెనీ ఉద్యోగస్తుల అసంతృప్తి

మాచర్ల నవంబరు 9: ఇక్కడి సిమెంటు ఫాక్టరీ ఉద్యోగస్తులకు అసంతృప్తి ప్రారంభింపబడింది. జిల్లా వైద్యశాఖాధికారి శ్రీ ఆర్. ఆర్. రెడ్డి ప్రారంభోత్సవం చేశారు. ఉద్యోగస్త

మద్రాసులో కొన్ని పేటలు జలమయం

వేలాదిజనానికి నిర్వాసం: కూవంనది వరద మూలంగా ఎలెక్ట్రిక్ రైళ్లు నిల్చిపోత

మద్రాసు, నవంబరు 11 : కూవంనదికి, ఒక ముప్పురుగుకాలువకు విపరీతమైన వరదలు వచ్చి, ఉత్తరమద్రాసులో కొన్ని ప్రాంతాలు నేడు జలమయమయ్యాయి. సుమారు 10 వేలమంది జనాన్ని సురక్షిత ప్రాంతాలకు తరలించటం జరిగింది.

పేదవారు విరివిగా నివసిస్తున్న స్టాన్లీ నగర్, అంబేద్కర్‌నగర్, లాల్ జగన్ పేట్ ఇంప్రూవ్‌మెంట్ ట్రస్ట్‌నగర్‌లు బాగా వరదతాకిడికి లోనయ్యాయని కార్పొరేషన్ అధికారులు తెల్పారు. కొన్ని ప్రాంతాలు దాదాపు ఐదు అడుగుల నీటిలో మునిగి ఉన్నాయి. నేటి మధ్యాహ్నం వరదనీరు పార్థసారథి సమీపానగల పోలీసుకైట్‌లో కూడా ప్రవేశించింది. సుమారు 300 మందిని ఆ ప్రాంతాలనుంచి బాలేచోటుకు వరదకు వచ్చింది.

పోలీసులు రాత్రి పొద్దుపోయేవరకూ పెద్ద పెద్ద విద్యుద్దీపాల సహాయంతో జనాన్ని సురక్షిత ప్రాంతాలకు తరలిస్తూనే ఉన్నారు.

గత రెండురోజులుగా కుండపోతగా వర్షం పడటంతో నగరంలోని పల్లపు ప్రాంతాలలో అనేకచోట్ల పేదవారి గుడిసెలు కొట్టుకు పోయాయి. సుమారు 40 వేలమంది జనాన్ని సురక్షితప్రాంతాలకు చేర్చవలసి వచ్చింది. వారందరిని కార్పొరేషన్ పాఠశాలలలో ఉంచి, కార్పొరేషన్ ఖర్చుపై భోజన వసుపాయాలు కల్పిస్తున్నారు.

నగరానికి 18, 25 మైళ్లదూరంలో ఉన్న చంబరాకం, పూండి రిజర్వాయర్‌లలో మిగులు నీటిని కూడా అడయారు నదులలోకి విడచటం వల్లనే, వాటికి విపరీతమైన వరద వచ్చినట్లు తెలుస్తోంది.

ఇంతకు ముందు 1943 పూర్ణవ్యాయ నీటి గట్లు తెంచుకుని ప్రవహించి ది.

కూవం నదికి ఇప్పుడు వచ్చిన వరద మహాలంగా మంగంబాక్కం, తదితర చోట్ల గల పెక్కు గుడిసెలలో వరదనీరు ప్రవేశించింది. పెరుంబక్కం, మంగళంలో ఈ నదికి గల వంతెనలు నీటిలో మునిగి పోయాయి.

నిన్న పొయంత్రం నుంచి వర్షం పడినందున ఈ వరదల వల్లనే ఆ వర్షం తోడు తగ్గుతాయని పబ్లిక్ వర్క్స్ వారు తెల్పారు.

రెండు రోజుల పాటు దట్టంగా మేఘాలు కమ్ముకుని, కుంభ వృష్టిగా వర్షించిన మీదట మద్రాసు నగరంలో నేడు ఎండ కాచింది.

చిల్లిపురం— కడలూర్ మోటార్‌గేటు వద్ద రైలు మార్గంలో పడిన గండిని మరమ్మతు చేశారు. అయితే చిల్లిపురం— తిరుచ్చి మార్గంలో చిల్లిపురం వృద్ధాచలం మధ్య 800 అడుగుల మేర పడిన గండిని పూర్తి చేయటం రేపటికి గాని పూర్తి కాదు. ఆ ప్రాంతంలో మరమ్మతు ఇంకా రైలుకట్ట మీదుగా జరుపుతోంది.

ఎగ్మోర్ నుంచి దక్షిణానికి గల పీటర్ గేటు వద్దనున్న రైలుబండ్ల రాకపోకలను నిన్న నిల్చివేశారు. నేడు అవి మామూలు ప్రకారం రాకపోకలు సాగిస్తాయి. అయితే చిల్లిపురం—తిరుచ్చి మార్గంలో వెళ్లవలసిన రైలుబండ్లను కడలూర్—వృద్ధాచలం మీదుగా మళ్లిస్తున్నారు.

కూవం నది వరదనీరు పార్క్— పోర్టు స్టేషన్‌ల మధ్య రైలు కట్ట మీదుగా ప్రవహిస్తున్నందుకు మద్రాసు బీచ్— మాంబలం మధ్యగల ఎలెక్ట్రిక్ రైలు బండ్ల రాకపోకలను నిల్చివేశారు.

వరదలు తగ్గుముఖం

కూవం, అడయార్ నదులలో వరద తగ్గుముఖం పట్టింది.

పరిస్థితి అదుపులోకి వచ్చిందని ఈ ఉదయం రెవిన్యూ మంత్రి శ్రీ వి. రామయ్యతో కలసి, వరద పీడిత ప్రాంతాలలో పర్యటించి వచ్చిన కార్పొరేషన్ కమిషనర్ తెల్పారు.

మద్రాసు-హైదరాబాద్ ఎక్స్‌ప్రెస్ రద్దు

మద్రాసు, నవంబరు 12 : దక్షిణ రైల్వే ఈశాన్య విభాగంలో బంబార్ పోస్టల్ మధ్య గండ్లు పడిన కారణంగా మద్రాసు నుంచి డెల్లీ (గ్రాండ్‌ట్రంక్) ఎక్స్‌ప్రెస్, హావుర ఎక్స్‌ప్రెస్‌లను అరక్కోణం, రేణిగుంట, గూడూరు మీదుగా తరలిస్తున్నారు. 53 నంబరు గల మద్రాసు—హైదరాబాద్ ఎక్స్‌ప్రెస్ రద్దు చేశారు. హైదరాబాద్—మద్రాసు ఎక్స్‌ప్రెస్‌ను గూడూరు వద్ద నిలిపివేసి, 53 నంబరు ఎక్స్‌ప్రెస్‌గా హైదరాబాద్ తిరిగి పంపుతున్నారు. నేటి రాత్రి బయలుదేరవలసిన మద్రాసు—విజయవాడ పాసింజరు రైలు కూడా రద్దు చేశారు.



బ్రిటిష్ విమాన దళాధిపతి ఎయిర్ - చీఫ్ మార్షల్ సర్ ఫ్రాంక్ ఎల్వర్డ్ ఈనెల 6 వ తేదీన న్యూఢిల్లీ వచ్చినప్పుడు భారత వైమానిక దళాధిపతి ఎయిర్ —చీఫ్ మార్షల్ అర్జున్‌సింగ్ ఆయనకు పాలం విమానాశ్రయంలో స్వాగతమిచ్చారు. కేడి ఎల్వర్డ్‌నికూడా ఈ చిత్రంలో చూడవచ్చు.

కేరళ ప్రతిపక్షాల మధ్య ఎన్నికల పొత్తు

అసెంబ్లీస్థానాల పంపిణీపై పూర్తి అంగీకారం: పార్లమెంటు స్థానాల విషయమై చర్చలు

కాలికట్, నవంబర్ 13 :

కేరళలో ఎన్నికలపొత్తు కుదుర్చుకోవాలని నిశ్చయించుకున్న ఏడు ప్రతిపక్షాలు రాష్ట్ర శాసన సభలోని 133 స్థానాల పంపిణీ విషయంలో "పూర్తిగా అంగీకారానికి" వచ్చాయి.

కేరళ ముస్లింలీగ్ ప్రధాన కార్యదర్శి శ్రీ సి. హెచ్. మహమ్మద్ కోయ నేటి అర్ధరాత్రి సమయంలో ఈ సంగతి ఇక్కడ పత్రికా లేఖరుల గోష్ఠిలో తెలియజేశారు.

శ్రీ కోయ లిఖిత పూర్వకంగా ఒక ప్రకటన చేస్తూ 19 పార్లమెంటు స్థానాల కేటాయింపు సమస్య రేపు చర్చకు రాగలదన్నారు.

విలేకరులు అడిగిన పెక్కు ప్రశ్నలకు ఆయన సమాధానాలు చెప్పడానికి నిరాకరించారు.

ఎన్నికలకు సమావేశంలో 125 స్థానాల విషయంలో ఒప్పందం కుదిరిందనీ, మిగిలిన స్థానాలను గూర్చి నేటి సమావేశం చర్చించిందనీ, ఇప్పుడు సంపూర్ణమైన ఒప్పందం కుదిరిందనీ శ్రీ కోయ వివరించారు.

ఈ ఒప్పందాన్ని అనుసరించి ఏ పార్టీకి ఎన్ని స్థానాలు వస్తాయో చెల్లడించడానికి ఆయన నిరాకరించారు.

మితవాద కమ్యూనిస్టు పార్టీ మలబార్ ప్రాంతంలోని మూడు స్థానాలను వదులు కొనడానికి అంగీకరించిందని సమైక్య సంఘటన ప్రతినిధి ఒకరు నేడు పత్రికా విలేకరులకు చెప్పారు.

అరవాడ కమ్యూనిస్టులు మలబారులో రెండు స్థానాలలో ఒకటి మితవాద కమ్యూనిస్టులకు వదిలారు. కొచిన్ మరియు లోయర్ కుట్టనాడ్‌లలో వారి స్థానాన్ని ఒకటి పుచ్చుకుంటారు. [illegible] పోటీచేయడానికి ప్రతిపక్షాలు కనీసం మరొక స్థానాన్ని అంగీకరించాలని ఆశిస్తున్నట్లు తెలుస్తోంది. చివరకు వారు పాలక్కాడ్ పార్లమెంటులో స్థానాలపై తమ వాదాన్ని విరమించారని సమైక్య సంఘటన ప్రతినిధి తెల్పారు.

కున్నమంగళం స్థానంపై ఎస్. ఎస్. పి. ముస్లింలీగ్‌ల మధ్య వచ్చిన వివాదాన్ని "పరిష్కర్తకు" నివేదించటం జరిగిందనీ, "పరిష్కర్తలు" ఆ స్థానం ఎస్. ఎస్. పి. కి వెందాలని నిర్ణయించారని ఆయన వివరించారు. 1965లో జరిగిన మధ్యంతరం ఎన్నికలలో కున్నమంగళం స్థానాన్ని ఎస్. ఎస్. పి. గెలుచుకున్నది.

కోయిలాండ్, తిరువేంద్రం జిల్లాలలో కొన్ని నియోజక వర్గాల విషయంలో ఆర్. ఎస్. పి., ఎస్. ఎస్. పి.ల మధ్య వచ్చిన వివాదం కూడా సంతృప్తికరంగా పరిష్కారమైంది. తిరువేంద్రం జిల్లాలో ఒక స్థానాన్ని ఆర్. ఎస్. పి.కి ఇవ్వడానికి ఎస్. ఎస్. పి. ఒప్పుకున్నది.

ఈ ఒప్పందం కింద ఆర్. ఎస్. పి.కి ఐదు స్థానాలు లభిస్తాయని సమైక్య సంఘటన ప్రతినిధి తెల్పారు.

అతివాద కమ్యూనిస్టు పార్టీకి కేటాయించిన స్థానాలలో కేరళ కాంగ్రెస్ పార్టీకి ఒక స్థానం ఇవ్వటం జరుగుతుంది.

శాసన సభా స్థానాలను పంచుకొనటం పూర్తి అయింది కాబట్టి, రేపు పార్లమెంటు సీట్ల పంపిణీ వ్యవహారం "పెద్ద సమస్య" కాబోదని సమైక్య సంఘటన ప్రముఖ నాయకుడొకరు పి. టి. ఐ. విలేకరికి చెప్పారు.

ఈ చర్చలలో అతివాద మితవాద కమ్యూనిస్టు పార్టీలు, ఎస్. ఎస్. పి., ముస్లింలీగ్, ఆర్. ఎస్. పి., కె. టి. పి., కె. ఎస్.పి., పాల్గొన్నాయి.

ఎన్నికల పొత్తు కుదుర్చుకొనడానికి నిన్న ఎదురయిన అభిప్రాయ భేదాలు కలసి, అయితే వాటిని సంప్రదింపుల ద్వారా పరిష్కరించుకోవచ్చునని అతివాద కమ్యూనిస్టు పార్టీ నాయకుడు శ్రీ ఇ. ఎం. ఎస్. నంబూద్రిపాద్ నేటి రాత్రి ఇక్కడ విలేకరులగోష్ఠిలో మాట్లాడుతూ అన్నారు. "మా విభేదాలపై బహిరంగంగా గాని, గ్రైవేటుగా గాని మంతనాలు జరుపుతాం. మా సమైక్యతా వాంఛకు దీని వల్ల ఇబ్బంది కాదు. మేము మరింత పటిష్టం కావడానికే ఇది తోడ్పడుతుంది." అని ఆయన వివరించారు.

అప్రధానమైన విషయాలను పురస్కరించుకుని ఎన్నికల పొత్తు విచ్ఛిన్నం కారాదని సమైక్య సంఘటనలోని పార్టీలు దీక్షగ్రీవంగా అభిప్రాయ పడినట్లు శ్రీ నంబూద్రిపాద్ తెలియ జేశారు.

"మేము కలసి కట్టుగా ఎన్నికలలో పోటీ చేస్తాం. మెజారిటీ వస్తే సుస్థిరమైన ప్రభుత్వం ఏర్పాటు చేస్తాం." అని కూడా ఆయన తెల్పారు.

సమైక్య సంఘటనకు మెజారిటీ వస్తే, ఏ పార్టీలు ప్రభుత్వంలో ఉండేది చెప్పటం ఇప్పుడప్పుడే సాధ్యంకాదని శ్రీ నంబూద్రిపాద్ అన్నారు.

ఆస్ట్రేలియా ఎన్నికల్లో లేబర్ పార్టీ గెలిస్తే...

అమెరికా ఒక మిత్రదేశాన్ని కోల్పోవడం తథ్యమట

సిడ్నీ, నవంబర్ 12—ఆస్ట్రేలియాలో ఈ నెలలోనే సాధారణ ఎన్నికలు జరుగనున్నాయి. వియత్నామ్ సమస్యపైనే అధికార పార్టీ, ప్రతిపక్షమైన లేబరు పార్టీలు ప్రధానంగా పోటీ పడుతున్నాయి.

ఈ ఎన్నికలలో లేబరు పార్టీ నెగ్గినట్లయితే వియత్నామ్ యుద్ధంలో తక్షణం అందగా నిలిచిన ఆస్ట్రేలియానాలు, అమెరికా కోల్పోతుంది.

లేబరు పార్టీ గెలిచిన పక్షంలో వియత్నాంలో పున్న ఆస్ట్రేలియా సైనిక దళాన్ని వెంటనే ఉపసంహరించగలదని పార్టీ నాయకుడు ఆర్థర్ కాల్‌వెల్ స్పష్టంగా ప్రకటించారు.

ఎన్నికల ప్రచారంలో వియత్నాం సమస్యపైనే కేంద్రీకరిస్తామని లేబరు పార్టీ నాయకులు చెప్పారు.

—:o:—

శ్రీ. శిశు సంక్షేమం

సంఘ సేవకులకు ఉపరాష్ట్రపతి ఉద్బోధ

న్యూఢిల్లీ, నవంబరు 12 : అశ్రద్ధ, పేదరికం, సాంఘికంగా వెనుకబడిన తనం, అవిటితనం మొదలయిన వాటి కారణంగా దుస్థితికి లోనయిన స్త్రీలు పిల్లల సంక్షేమం పట్ల సంఘ సేవకుల ఇతోధికమైన శ్రద్ధను తీసుకొనవలసి ఉన్నదని రాష్ట్రపతి డాక్టర్ జాకీర్ హుస్సేన్ నేడిక్కడ ఉద్బోధించారు.

సంఘ సేవకులకు సాంబారి, దయతో పాటుగా, సాంఘిక మానసిక వాదాలకు సంబంధించిన శాస్త్రీయ పరిజ్ఞానం కూడా ఉండాలని ఆయన చెప్పారు. ఈ లక్షణాలు లేక పోయినట్లయితే సంఘసేవకుల కార్యకలాపాలు యాంత్రికం కాగలవని ఆయన హెచ్చరించారు.

ఢిల్లీ విశ్వవిద్యాలయంలో ఢిల్లీ సాంఘిక సేవా పాఠశాల కొత్త భవనాలకు రాష్ట్రపతి నేడు ప్రారంభోత్సవం చేశారు.

పరినాట్లకు యంత్రం

లండన్, నవంబర్ 11: బ్రిటన్‌లోని జాతీయ ఇంజనీరింగు సంస్థ వారు పరినాట్లకు ఉపయోగించే యంత్రాన్ని రూపొందించారని తెలియజేశారు. ఇది పరీక్షించడానికి పక్షం రోజులు పట్టగలదని వారు తెలియజేశారు. ఈ యంత్రం సింహళంలోను, దక్షిణ భారతదేశంలోను, ఫిలిప్పీన్స్ లోను జరుగుతాయి. శ్రీ డి. ఎస్. బట్టన్ దీనిని నిర్వహిస్తారు.

శ్రీ బట్టన్ ఇప్పుడు భారతదేశంలో వున్నారు. త్వరలోనే సింహళం బయలుదేరిపోతారు.

ఇప్పుడు బ్రిటిష్ ఇంజనీరింగ్ సంస్థ తయారు చేసిన యీ నాటి నాట్ల యంత్రం కొయ్యతో చెయ్యబడింది. స్థానికంగా దొరికే సామగ్రులతో దాన్ని ఏదేశంలో పడితే, అచటనే నిర్మించుకోవచ్చు. అట్టే ఖర్చులో నిమిత్తం లేకుండా తయారవుతుంది.

ఇప్పుడు ఈ జరుగుతున్న పరీక్షలు ఒడంబడుకు జరుగుతున్నాయి. ఈ యంత్రంలయా దేశాల పరిస్థితులను బట్టి ఎట్టువంటి మార్పులుఅవసరమో ఇప్పుడు పరిశీలించడం జరుగుతున్నది. ఈ పరిస్థితులు అనుకూలంగా వుండే సూచనలుగా మనుష్యులతోడిగే పనికన్నా, యీ యంత్రం రెట్టింపు పని చేస్తుంది.

ఇంతకు పూర్వమే ఇతర ఆగ్నేయాసియా దేశాలలో ఈ యంత్రాన్ని శ్రీ బట్టన్ పరీక్షించి వున్నారు.

—:o:—

బ్రాడ్ మాస్కో యాత్రపై హరిమన్ ఆశాభావం

జ్యూరిచ్, నవంబరు 12: బ్రిటను విదేశాంగ మంత్రి జార్జ్‌బ్రౌన్ సోవియట్ విదేశాల విదేశాల్లో శాంతిసాధనకు జరుగుతున్న కృషిపై గణనీయమైన ప్రభావాన్ని కలిగివుండగలదని తాను భావిస్తున్నట్లుతమెరికా సంచార రాయబారి అవెరెల్ హరిమన్ నిన్న ఇక్కడ అన్నారు. జార్జ్ బ్రౌన్ ఈ నెల 21 వ తేదీన మాస్కో వెడుతున్నారు.

శ్రీ బ్రౌన్ చర్చలవల్ల కొంతమేరకైనా సత్ఫలితాలు కలుగవచ్చునని తాను ఆశిస్తున్నానని [illegible]

ఇరువురు వ్యక్తుల మృతి

అగ్నిమాపకదళం అధికారులతోసహా పెక్కుమందికి గాయాలు: దీపావళినాడు దుర్ఘటన

కలకత్తా, నవంబరు 13: కేంద్ర కలకత్తాలోని ఒక రెండంతస్తుల భవనంలో నిన్న రాత్రి అగ్ని ప్రమాదం సంభవించిన కారణంగా, అగ్నిమాపక దళానికి సంబంధించిన ఒక వ్యక్తితో సహా యిద్దరు వ్యక్తులు మరణించారు.

దీపావళి పండుగ సందర్భంగా, టపాకాయలతో పండుగ జరుపుకొంటూండగా ఈ దుర్ఘటన సంభవించింది.

భవనం తాలూకు గోడ ఒకటి కూలిపోగా ఆ యిద్దరు వ్యక్తులు దాని కింద ఉండిపోయారు. ఆ తర్వాత వారి దేహాలను వెలికి తీశారు.

అగ్నిమాపక దళానికి చెందిన ముగ్గురికి గాయాలు తగిలాయి. అందులో ఒకర్ని ఆసుపత్రిలో చేర్చవలసివచ్చింది. అగ్నిమాపకదళం కార్యకలాపాలు పర్యవేక్షిస్తున్న ఒక డివిజనల్ ఆఫీసర్ ఒడలు కాలినందున ఆయనను కూడా ఆసుపత్రిలో చేర్చారు.

భవనం క్రింది అంతస్తులోని గోదాములో ఎలక్ట్రిక్ తీగెలు ఒకదానితో ఒకటి అల్లుకున్నందుకు ప్రమాదం సంభవించిందని అధికారులు చెప్పారు.

12 అగ్నిమాపక యంత్రాలు రెండు గంటలపాటు తీవ్రతరంగా ప్రయత్నించి పంటలు 'దాదాపు అదుపులోకి తేగలిగాయి. ఎనిమిది యంత్రాలు నిన్న అర్ధరాత్రివరకూ నీరు చిమ్ముతూనేవున్నాయి.

వరయూర్‌లో

దీపావళి సందర్భంగా పిల్లలు కాల్చిన టపాకాయల వల్ల అగ్నిప్రమాదం సంభవించి వరయూర్‌లోని 55 గుడిసెలు దగ్ధమై పోయాయి.

కుటుంబానికి నలభై రూపాయల చొప్పున పరిహారం అందజేస్తామని రెవిన్యూ అధికారులు హామీ యిచ్చారు.

బాధితులను భోజనపదార్థాలు, పురాతన వస్త్రాధ్యక్షుడు శ్రీ లోర్పాస్వామిపిళ్లై ఆధ్వర్యాన ప్రముఖులు ఏర్పాటు చేశారు.

వేలంపాటలో అగ్రి సమావేశం:

తెలుగు, కన్నడాలకు గుర్తింపు

కోయంబత్తూరు, నవంబరు 12: కోయంబత్తూరు జిల్లాలో అధికార వ్యవహారాలకు సంబంధించినంతవరకు తెలుగు, కన్నడ భాషలను అల్పసంఖ్యాక వర్గం భాషలుగా అధికార రీత్యాగుర్తించటం జరిగింది.

ప్రాంతీయభాష అయిన తమిళంతోపాటు కోయంబత్తూరు, ఉడుమాల్‌పేట, పల్లడం, పొల్లాచ్చి, గోబి తాలూకాలలో తెలుగునుకూడా అధికార వ్యవహారాలలో వాడుతారు. అదేవిధంగా తాలూకాలో తెలుగు, కన్నడ భాషల రెండింటికి అల్పసంఖ్యాక వర్గాల భాషలుగా గుర్తింపు యిచ్చారు.

మళయాళం మాట్లాడే వారి జనాభా కోయంబత్తూరులో 15శాతంకన్న తక్కువగా ఉన్నందున ఆ భాషను అల్పసంఖ్యాకుల భాషగా గుర్తించటం జరుగలేదు.

కెనడాలో ప్రపంచ సంత: కోసిగిన్‌కు ఆహ్వానం

మాస్కో, నవంబర్ 12—1967 లో మాంట్రియల్‌లో ఏర్పాటు చేస్తున్న ప్రపంచ సమ్మేళనానికి ప్రధాని అలెక్సాండ్రోవిచ్ కోసిగిన్‌ను, అధ్యక్షుడు పోడ్గార్నీ కెనడా ఆహ్వానించింది.

ఈ ప్రదర్శనను పురస్కరించుకుని కెనడా పంపిన ఆహ్వానం [illegible] అమెరికా అధ్యక్షుడు జాన్సన్, [illegible] రాణి ఎలిజబెత్ ప్రభృతి అధ్యక్షులు [illegible] అంగీకరించారు.

చేలం అమ్మకం

భారత ఆధ్యక్షుని తరపున, మద్రాసు దక్షిణ రైల్వే, కంట్రోలర్ ఆఫ్ స్టోర్స్ వారి ఉత్తర్వు క్రింద మెకానికల్ అండ్ జనరల్ స్టోర్సు డిపో, దక్షిణ రైల్వే, పెరంబూరు (దక్షిణం) వద్ద ఉన్న యోగములేని వాగన్లు, కోచీలు, ఉపయోగములేని మిషినులు, స్క్రాప్ రైల్సు, స్టీల్ స్లీపర్స్, ఇంటిండ్ అండ్ పెపీకట్ ఆఫ్ స్క్రాప్స్, స్క్రాప్ స్మాల్ టూల్స్, టీబర్స్ మరియు పిక్ గొడ్డళ్లు, క్రానుమరియు గ్లాస్ స్క్రాప్స్, ఖాళీ రెపిస్టికల్స్, స్క్రాపు టిన్, యింకర చిల్లర అంటుటములు 24—11—66 తేదీ ఉ. 10 గంటలకు, సంక్రమణ అండ్ కం. నవర్నమెంటు లైసెన్స్, 117, లర్నినియస్ వీధి, మద్రాసు—1 వారిచే వేలంలో అమ్మబడును. వ్యాటలాగులకు లక్షణటకు వ్రాయాలి.

సభలు - సమావేశాలు

కృష్ణా జిల్లా స్వతంత్రపార్టీ మహాసభలు నవంబరు 14 ఉదయం 8 గంటలకు నందిగామలో శ్రీ భారత్‌టాకీస్‌లో ప్రారంభమవుతాయి. ఆచార్యరంగా, శ్రీ గొతులచ్చన్న, రాజగోపాల్ నాయుడు ప్రభృతులు పాల్గొంటారు.

మర్డంగిగ్రామేశ్వర శ్రీ పొట్లూరివీర రాఘవయ్యచౌదరి 24 వ వర్ధంతి ఉత్సవము 14 వ తేది సాయంత్రం 5 గంటలకు విజయవాడ సత్యనారాయణపురంలోని శ్రీ నర్రా గోపాలకృష్ణయ్య భవనములో జరుగుతుంది.

శ్రీ కారుమంచి వెంకటసుబ్బయ్యచౌదరి అధ్యక్షత వహిస్తారు.

'గానార్జున' శ్రీ క్రోవి సత్యనారాయణశాస్త్రి, శ్రీ వేదుమూరి కృష్ణమూర్తి (ప్రభుత్వ సంగీతకళాశాల ప్రిన్సిపాల్) ప్రసంగిస్తారు.

హిందూస్థాన్ బ్రిడియల్ ఇన్సూరెన్స్ కం. (హైదరాబాద్) మేనేజింగ్ డైరెక్టర్ డా. రావూచార్ ఈ 14 వ తేదీన విజయవాడ రోటరీక్లబ్బు సమావేశంలో ప్రసంగిస్తారు.

Printed and Published for Nageswara Rao Estates Private Ltd by S. Radhakrishna at the Andhra Patrika Press, Gandhi Nagar, Vijayawada-3. Editor : S. Sambha Prasad, Phone : Vijayawada 5667, 5226.

30 మంది మృతి

బ్రజవిల్, నవంబరు 12: కాంగోలోని బ్రజవిల్‌కు సుమారు 150 మైళ్ళ దూరములో ఒక ప్రయాణికుల బస్సు నిన్న నదిలో పడిపోగా 30మంది మరణించారు.

FROM TO-DAY
NEW ELPHINSTONE
RAJAKUMARI AND
NEW SARASWATHY
NAGERKOIL
PRESIDENT OF INDIA'S GOLD MEDAL WINNER
FOR INDIA'S BEST FEATURE FILM 1965
KANMANI FILMS
CHEMMEEN
MALAYALAM SUPER HIT
PRODUCED BY BABU
DIRECTED BY RAMU KARIAT

మా చిత్రంలో ప్రముఖపాత్ర నిర్వహిస్తున్న కారెక్టర్ యాక్టర్
శ్రీ గుమ్మడి వెంకటేశ్వరరావుగారికి
"విజయోస్తు" అంటూ
మా శుభాకాంక్షలు అందజేస్తున్నాం
నేడే
హైదరాబాద్ సారథి స్టూడియోలో
మా ప్రథమ సాంఘిక చిత్రం "అమాయకుడు"
షూటింగ్ ప్రారంభమవుతోంది
ఉదయశ్రీ పిక్చర్స్
హైదరాబాద్

రుదండి ముందు కంటూ
"రప్పా" మయనమైన
మా చిత్ర కథానాయకి
అందాల అపురూప అందాల నటీమణి
శ్రీమతి జమున కు

మా చిత్రంలో ప్రముఖపాత్ర
నిర్వహిస్తున్న కారెక్టర్ యాక్టర్
శ్రీ గుమ్మడి వెంకటేశ్వరరావు గారికి
"విజయోస్తు" అంటూ
మా శుభాకాంక్షలు అందజేస్తున్నాం
నేడే

ఇంచెక్
ఇది పక్కాగా పూర్తిగా
భారతీయుల స్వంత
ఆటో మోటివ్
టైరు కంపెనీ
ఇంచెక్
టైర్స్ లిమిటెడ్

శ్రీ కృష్ణసాయి ఫిలింస్...
మనసే మందిరం
కథ, స్క్రీన్‌ప్లే, దర్శకత్వం
శ్రీధర్
"ప్రేమపవిత్రం, పెళ్ళిపవిత్రం
ఎది నిజమౌ బంధం...?
- ఈ నిరంతర సమస్యను నిర్మలంగా
చర్చించిన నిర్మాత చిత్రం!"
40 వ రోజు
నిర్మాత
యర్రా అప్పారావు
శ్రీఫిలింస్